బీమాకు తగ్గుతున్న గిరాకీ

2023-24లో 4 నుంచి 3.7 శాతానికి క్షీణించిన వృద్ధి

ఏటేటా పడిపోతున్న కొత్త పాలసీ కవరేజీలు

ఐఆర్‌డీఏఐ వార్షిక నివేదికలో తేటతెల్లం



న్యూఢిల్లీ, డిసెంబర్ 25: ఓవైపు దేశంలో 'అందరికీ బీమా' లక్ష్యంతో భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికారిక సంస్థ (ఐఆర్‌డీఏఐ) ముందుకెళ్తుంటే.. మరోవైపు ఏటేటా పాలసీలు తీసుకునేవారి సంఖ్య క్షీణిస్తున్నది. 2047కల్లా ప్రతీ భారతీయునికి బీమా ఉండాలన్నది బీమా రంగ రెగ్యులేటర్ ఐఆర్‌డీఏఐ ఆశయం. కానీ గత రెండు ఆర్థిక సంవత్సరాల తీరును చూస్తే.. ఇది నెరవేరడం అంత ఈజీ కాదని స్పష్టమైపోతున్నది. అవును.. ఐఆర్‌డీఏఐ 2023-24 వార్షిక నివేదికలోని వివరాలను చూస్తే ఇంతే మరి. గత ఆర్థిక సంవత్సరం (2023-24) దేశంలో ఇన్సూరెన్స్ పెనెట్రేషన్ (జీడీపీలో వార్షిక ప్రీమియంల నిష్పత్తి) 3.7 శాతానికి పరిమితమైంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2022-23) ఇది 4 శాతంగా ఉండటం గమనార్హం. ఇక 2021-22లోనైతే 4.2 శాతంగా నమోదైంది. దీంతో ఏండ్లు గడుస్తున్నకొద్దీ కొత్త పాలసీలు అంతకంతకూ పడిపోతున్నాయన్నమాట. ఏటేటా ఇన్సూరెన్స్ కంపెనీలు వసూలు చేస్తున్న బీమా ప్రీమియంల ఆధారంగా ఈ బీమా పెనెట్రేషన్‌ను అంచనా వేస్తారన్న విషయం తెలిసిందే.

జీవిత బీమాలో..

జీవిత బీమాను తీసుకోవడంలో చాలామంది అంతగా ఆసక్తి చూపట్లేదని తాజా ఐఆర్‌డీఏఐ రిపోర్టు ఆధారంగా తేటతెల్లమవుతున్నది. ఈ ఏడాది మార్చి 31తో ముగిసిన సంవత్సర కాలంలో లైఫ్ ఇన్సూరెన్స్ పెనెట్రేషన్ వృద్ధిరేటు 2.8 శాతానికి తగ్గుముఖం పట్టింది. అంతకుముందు ఏడాదిలో ఇది 3 శాతంగా ఉన్నది. ఇక నాన్-లైఫ్ కవరేజీలు 1 శాతంతో స్థిరంగా ఉన్నాయి. దీంతో దేశంలో బీమా వ్యాప్తికి మరింతగా కృషి చేయాలని బీమా రంగ సంస్థలకు ఐఆర్‌డీఏఐ పిలుపునిచ్చింది. వచ్చే 23 ఏండ్లలో (2047 నాటికి) దేశంలోని మొత్తం జనాభాకు బీమా సదుపాయం ఉండేలా శ్రమించాలన్నది.

పెరిగిన తలసరి ప్రీమియం

గత ఆర్థిక సంవత్సరం తలసరి బీమా ప్రీమియం 95 డాలర్లకు పెరిగింది. అంతకుముందు ఇది 92 డాలర్లే. నాన్-లైఫ్ ఇన్సూరెన్స్‌లో 22 నుంచి 25 డాలర్లకు పెరగగా.. లైఫ్ ఇన్సూరెన్స్‌లో 70 డాలర్లుగానే ఉన్నది. కాగా, 2016-17 నుంచి ఏటా తలసరి బీమా ప్రీమియంలు పెరుగుతూనే ఉన్నట్టు ఐఆర్‌డీఏఐ చెప్తున్నది. ఇదిలావుంటే గత ఏడాది ప్రపంచ బీమా నమోదులో వృద్ధి 7 శాతంగా ఉన్నది. జీవిత బీమాలో 2.9 శాతంగా, జీవితేతర బీమా పాలసీల్లో 4.1 శాతంగా ఉన్నట్టు అంచనా. ఇక 2023లో ప్రపంచ తలసరి బీమా ప్రీమియం 889 డాలర్లుగా ఉన్నది. అమెరికా, దక్షిణ కొరియా, బ్రిటన్‌లలో ఇన్సూరెన్స్ పెనెట్రేషన్ వరుసగా 11.9, 11, 9.7 శాతాలుగా ఉన్నాయి. దక్షిణాఫ్రికాలోనూ 11.5 శాతం నమోదవడం విశేషం. నాన్-లైఫ్ ఇన్సూరెన్స్ ఇండస్ట్రీలో 2023-24కుగాను క్లెయిముల నిష్పత్తి స్వల్పంగా తగ్గినట్టు ఐఆర్‌డీఏఐ తెలిపింది. 82.52 శాతంగా ఉందన్నది. 2022-23లో ఇది 82.95 శాతంగా ఉన్నది.

దుమ్మురేపిన మ్యూచువల్ ఫండ్స్

ఈ ఏడాది రూ.17 లక్షల కోట్లు పెరిగిన ఇండస్ట్రీ ఆస్తులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 25: దేశీయ మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీకి ఈ ఏడాది గొప్ప ఉత్సాహమే లభించింది. ఈ సంవత్సరం మొదలు నవంబర్ నెలాఖరుదాకా మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ నిర్వహణలోని ఆస్తుల (ఏయూఎం) విలువ ఏకంగా రూ.17 లక్షల కోట్లపైనే పెరిగింది మరి. గత ఏడాది డిసెంబర్ 31కల్లా రూ.50.78 లక్షల కోట్లుగా ఉన్న ఆస్తులు.. గత నెలాఖరుకు ఆల్‌టైమ్ హైని తాకుతూ రూ.68 లక్షల కోట్లకు చేరాయి. మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ అసోసియేషన్ (యాంఫీ) తాజాగా తెలిపిన వివరాల ప్రకారం ఈ ఏడాది సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ల (సిప్) ద్వారా వచ్చిన పెట్టుబడులు రూ.2.4 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. డిసెంబర్ గణాంకాలూ వస్తే ఆస్తులు మరింతగా పెరగడం ఖాయమే. ఈ క్రమంలో ఈక్విటీ ఫండ్స్‌లోకి, ప్రధానంగా సిప్‌ల ద్వారా పెట్టుబడులు వచ్చే ఏడాది కూడా పెరుగుతాయన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, మ్యూచువల్ ఫండ్స్ ఇండస్ట్రీ నిర్వహణలోని ఆస్తులు ఇలా పెరగడం ఇది వరుసగా 12వ సంవత్సరం కావడం విశేషం.

ఓలా ఒకేరోజు 3,200 స్టోర్లు



న్యూఢిల్లీ, డిసెంబర్ 25: ప్రముఖ ఎలక్ట్రిక్ వాహన సంస్థ ఓలా స్పీడ్ పెంచింది. ఒకేసారి దేశవ్యాప్తంగా 3,200 అవుట్‌లెట్లను తెరిచింది. దీంతో మొత్తం అవుట్‌లెట్ల సంఖ్య 4 వేలకు చేరుకున్నాయి. కొనుగోలుదారులకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో మెట్రో, ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో సైతం స్టోర్లను ప్రారంభించినట్లు ఓలా ఎలక్ట్రిక్ సీఎండీ భావిశ్ అగర్వాల్ తెలిపారు. దీంట్లోభాగంగా హైదరాబాద్‌లోనూ స్టోర్‌ను ప్రారంభించింది. సర్వీస్ సెంటర్ కలుపుకొని ఏర్పాటు చేసిన ఈ స్టోర్లలో పూర్తిగా ఆధునీకరించినట్లు చెప్పారు.

ఎన్ఆర్ఐ డిపాజిట్లు అదుర్స్

- ఏప్రిల్-అక్టోబర్ మధ్యకాలంలో 12 బిలియన్ డాలర్లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 25: రూపాయి పతనం ప్రవాస భారతీయులకు కలిసొస్తున్నది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రోజుకొక కనిష్ఠ స్థాయికి పడిపోతుండటంతో విదేశాల్లో స్థిరపడిన భారతీయులు దేశీయంగా భారీగా పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తున్నారు. ఇక్కడ కూడా రియల్ ఎస్టేట్ రంగం అంతంత మాత్రంగానే ఉండటంతో ప్రత్యామ్నాయాల్లో భాగంగా డిపాజిట్లకు మొగ్గుచూపుతున్నారని రిజర్వు బ్యాంక్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఏడు నెలల్లో(ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు) ఏకంగా 12 బిలియన్ డాలర్ల విలువైన డిపాజిట్లు చేశారు. వీటిలో ఫారిన్ కరెన్సీ నాన్-రెసిడెంట్(ఎఫ్‌సీఎన్ఆర్) డిపాజిట్లు, నాన్-రెసిడెంట్ ఎక్స్‌టర్నల్(ఎన్ఆర్ఈ) డిపాజిట్లు, నాన్-రెసిడెంట్ ఆర్డినరి(ఎన్ఆర్‌వో) డిపాజిట్లు ఉన్నాయి. క్రితం ఏడాది ఇదే సమయంలో చేసిన 6.11 బిలియన్ డాలర్ల డిపాజిట్లతో పోలిస్తే రెండు రెట్లు పెరిగాయి. దీంతో అక్టోబర్ 2024 చివరినాటికి ఎన్ఆర్ఐ డిపాజిట్లు 162.69 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అంతక్రితం ఏడాది ఇది 143.48 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఒక అక్టోబర్ నెలలోనే ప్రవాస భారతీయులు బిలియన్ డాలర్ల విలువైన పెట్టుబడులు పెట్టడం విశేషం. వీటిలో అత్యధికంగా ఎఫ్‌సీఎన్ఆర్(బీ) డిపాజిట్ల రూపంలో వచ్చాయని సెంట్రల్ బ్యాంక్ వెల్లడించింది. ఏడాది క్రితం 2.06 బిలియన్ డాలర్లు రాగా, ఈసారి మూడింతలు పెరిగి 6.1 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని తెలిపింది. ఏడాది నుంచి ఐదేండ్ల కాలపరిమితితో కూడిన డిపాజిట్లకు అత్యధిక మంది ఎన్ఆర్ఐలు ఆసక్తి చూపుతున్నారని, ఈ డిపాజిట్లు కూడా విదేశీ కరెన్సీ రూపంలో చేస్తుండటం విశేషం.

పసిడి పరుగో..పరుగు

గడిచిన ఏడాదిలో 30 శాతం వరకు పెరిగిన ధరలు

2025లో పెద్దగా మార్పుండదంటున్న విశ్లేషకులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 25: బంగారం ధగధగ మెరుస్తున్నది. అంతర్జాతీయ దేశాల్లో అనిశ్చిత పరిస్థితులు ఏర్పడటంతో పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాలవైపు మళ్లించడంతో ప్రస్తుతేడాది ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. దీంతో గడిచిన ఏడాది కాలంలో బంగారం, వెండి ధరలు 30 శాతం వరకు పెరిగాయి. అగ్ర రాజ్యం అమెరికా ఆర్థిక సంక్షోభంలోకి కూరుకుపోతుండటం, పశ్చిమాసియా దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితులు కారణంగా ఈ ఏడాది ధరలు భారీగా పెరిగాయని విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. ప్రస్తుతం బంగారం ధరలు దేశవ్యాప్తంగా రూ.76 వేల నుంచి రూ.78 వేల స్థాయిలో ఉన్నాయి. కానీ, వచ్చే ఏడాది తులం పుత్తడి ధర రూ.81 వేల స్థాయిలో ఉంటుందని విశ్లేషకులు అంచనావేస్తున్నారు. పుత్తడితోపాటు వెండి ధరలు భారీగా పెరుగుతున్నాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో పాటు ఎలక్ట్రానిక్స్, సోలార్ ప్యానెళ్లు, హెల్త్ కేర్, ఎలక్ట్రిక్ వాహనాల్లోనూ వెండి వాడకం భారీగా పెరిగింది. సరఫరా-డిమాండ్ మధ్య వ్యత్యాసం అధికంగా ఉండటం కూడా ధరలు పెరగడానికి కారణమని వారు అంటున్నారు.

ధరలు పెరగడానికి ప్రధాన కారణాలు

- అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొనడం
- అమెరికా ఆర్థిక సంక్షోభంలోకి జారుకోవడం
- పెట్టుబడిదారులు ఈక్విటీల కంటే అతి విలువైన లోహాలకు మొగ్గుచూపడం
- క్రమంగా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను తగ్గిస్తుండటం కూడా..
- మధ్య తూర్పుదేశాల్లో యుద్ధమేఘాలు కమ్ముకోవడం ..

ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లు తగ్గించడం

ఫెడరల్ రిజర్వు బ్యాంక్ వడ్డీరేట్లను క్రమంగా తగ్గించడం కూడా ధరలు పెరగడానికి ప్రధాన కారణమని విశ్లేషిస్తున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడానికి వడ్డీరేట్లను అర శాతం తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం కూడా కారణమన్నారు. యూఎస్ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ మళ్లీ గెలవడంతో వ్యాపార అనుకూల నిర్ణయాలు తీసుకునే అవకాశాలున్నట్లు వ్యాపార వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు, ఈక్విటీ మార్కెట్లు కుప్పకూలుతుండటం కూడా ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను సురక్షితమైన గోల్డ్‌వైపు మళ్లించారు. గడిచిన రెండు నెలల్లో ఈక్విటీ మార్కెట్లు 11 శాతం వరకు నష్టపోయాయి. అలాగే పలు దేశాల సెంట్రల్ బ్యాంక్‌లు 500 టన్నులకు పైగా బంగారాన్ని కొనుగోలు చేశాయి.

జనవరి 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

హైదరాబాద్, డిసెంబర్ 25 (నమస్తే తెలంగాణ): తిరుమల శ్రీవారి ఆలయంలో జనవరి 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నట్టు ఆలయ అధికారులు తెలిపారు. సాధారణంగా సంవత్సరంలో నాలుగు సార్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీ. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు మంగళవారం ఆలయశుద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

8 నుంచి ఆఫ్‌లైన్ టికెట్లు..

శ్రీవారి వైకుంఠద్వార దర్శన టికెట్లకు భారీ డిమాండ్ ఉన్నది. ఇప్పటికే ఆన్‌లైన్‌లో విడుదల చేసిన 1.40 లక్షల టికెట్లు కేవలం 18 నిమిషాల్లోనే అయిపోగా.. ఆఫ్‌లైన్ టికెట్లకు పోటీ నెలకొన్నది. వీటిని జనవరి 8 నుంచి విడుదల చేసేలా టీటీడీ ఏర్పాట్లుచేస్తున్నది.

అన్నప్రసాదానికి కోటి విరాళం..

రిలయన్స్ ఇండస్ట్రీస్ సీఈవో పీఎంఎస్ ప్రసాద్ బుధవారం అన్నప్రసాదం ట్రస్టుకు రూ.1,11,11,111 విరాళంగా అందించారు. విరాళం డీడీని టీటీడీ అదనపు ఈవో వెంకయ్యచౌదరికి అందజేశారు.

పరకామణిలో 100 కోట్ల కుంభకోణం

- టీటీడీ సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి ఆరోపణ
- విచారణ జరపాలని చైర్మన్‌కు వినతి

హైదరాబాద్, డిసెంబర్ 25 (నమస్తే తెలంగాణ) : తిరుపతిలోని పరకామణిలో రూ.100 కోట్ల కుంభకోణం జరిగిందని టీటీడీ పాలక మండలి సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. దీనిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుకు వినతిపత్రం అందజేశారు. భానుప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ.. పరకామణిలో పెద్దజీయర్ తరపున సీవీ రవికుమార్ అనే వ్యక్తి విదేశీ కరెన్సీ లెక్కించేవారని తెలిపారు. కొన్నేండ్లుగా ఆయన రహస్యంగా దాదాపు రూ.200 కోట్ల విదేశీ కరెన్సీని బయటకు తరలించినట్టు అనుమానాలు వెల్లువెత్తాయని చెప్పారు. 2023 ఏప్రిల్ 29న సీవీ రవికుమార్ శ్రీవారి హుండీ నగదు తరలిస్తూ పట్టుబడడంతో అతనిపై ఎఫ్ఐఆర్ నమోదైందని, అయితే లోక్‌అదాలత్‌లో రాజీకి వచ్చారని వివరించారు.

అంగన్‌వాడీలపై సర్కారు చిన్నచూపు

- నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం
- 9 నెలలుగా అద్దె చెల్లించని సర్కారు
- అటకెక్కిన హామీలు, తీరని అవస్థలు
- తీవ్ర ఆందోళనలో టీచర్లు, వర్కర్లు

హైదరాబాద్, డిసెంబర్ 25(నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలను పట్టించుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తున్నది. చిన్న పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం కోసం ఉద్దేశించిన అంగన్‌వాడీలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని టీచర్లు మండిపడుతున్నారు. అంగన్‌వాడీల్లో పనిచేస్తున్న టీచర్లు, వర్కర్లను, ఉద్యోగ విరమణ పొందిన వారి సమస్యలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో అంగన్‌వాడీ టీచర్లకు ఇచ్చిన హామీలను అటకెక్కించారని మండిపడుతున్నారు. గత జూన్‌లో ఉద్యోగ విరమణ పొందిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను ఇంతవరకు అందించలేదు. దీంతో వారంతా తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ కింద టీచర్‌కు రూ.2 లక్షలు, ఆయాకు రూ.1 లక్ష వరకు ఇస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి ఆ విషయం మర్చిపోయారని విమర్శిస్తున్నారు. ఈ అంశంలో జీవో జారీ చేయకుండా కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యం వహిస్తున్నదని, మహిళాశిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్కను కలిసి విజ్ఞప్తి చేసినా స్పందన లేదని మండిపడుతున్నారు.

అద్దె భవనాల్లో అంగన్‌వాడీలు

రాష్ట్రంలో దాదాపు 12 వేలలకు పైగా అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. గత ప్రభుత్వం భవన యజమానులకు ఎప్పటికప్పుడు అద్దె చెల్లించింది. కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది నెలలుగా బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఈ విషయమై అంగన్‌వాడీ టీచర్ల సంఘం నాయకులు పలుమార్లు ప్రభుత్వానికి వినతి పత్రాలు అందచేశారు. భవనాల యజమానులు బకాయిల కోసం టీచర్లను నిలదీస్తున్నారు. సామాన్లు బయట పడేస్తామని హెచ్చరిస్తున్నారు. కేంద్రాలకు తాళాలు వేస్తామని బెదిరిస్తున్నారు. సర్కారు వెంటనే అద్దె బకాయిలు విడుదల చేయాలని టీచర్లు డిమాండ్ చేస్తున్నారు.

కనీసం పాలు కూడా ఇవ్వలేరా?

అంగన్‌వాడీ కేంద్రాల్లో నిధులు లేక గర్భిణులు, బాలింతలకు పాల పంపిణీ సరిగా జరగడం లేదు. కొందరు కాంట్రాక్టర్లు రెండు నెలలకోసారి పంపిణీ చేయాల్సిన టెట్రా ప్యాక్ పాలను మూడు నెలలైనా అందించడం లేదు. తమకు సకాలంలో పాల సరఫరా బిల్లులు అందడంలేదని, అందువల్ల సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్న చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, సంబంధితశాఖ మంత్రి, అధికారులు దృష్టి సారించాలని, పాల కొరతను తక్షణమే నివారించాలని డిమాండ్ చేస్తున్నారు.

న్యాక్‌లో మనం పూర్

- 88% విద్యాసంస్థలకు నో అక్రెడిటేషన్
- 2వేల కాలేజీల్లో కేవలం 260కే న్యాక్ గుర్తింపు
- ఇటీవల వివరాలు వెల్లడించిన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్

హైదరాబాద్, డిసెంబర్ 25 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో ఉన్నత విద్యలో నాణ్యత ప్రశ్నార్థకంగా మారింది. ఇందుకు నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) గుర్తింపు గల కాలేజీల సంఖ్యయే నిదర్శనం. 88శాతం కాలేజీలు న్యాక్ గుర్తింపును దక్కించుకోలేదు. ఈ విషయంలో రాష్ట్రంలోని కాలేజీలు అత్యంత వెనుకబడి ఉన్నాయి. 2,083 కాలేజీలుంటే కేవలం 260(12%) మాత్రమే ఇప్పటి వరకు న్యాక్ గుర్తింపు దక్కించుకున్నాయి. దీంట్లో 90 వరకు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలే ఉన్నాయి. ఈ విషయాన్ని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) ఇటీవలే వెల్లడించింది.

యూజీసీ వెల్లడించిన వివరాలిలా..

- రాష్ట్రంలో 31 వర్సిటీలుండగా 11 మాత్రమే న్యాక్ గుర్తింపు పొందాయి.
- ఓయూ న్యాక్ గుర్తింపు గడువు పూర్తవగా ఇంత వరకు తిరిగి దక్కించుకోలేదు. తెలంగాణ, శాతవాహన, పాలమూరు, తెలుగు వర్సిటీలు న్యాక్ గుర్తింపులేకుండానే నడుస్తున్నాయి.
- ఇప్పు వర్సిటీ న్యాక్ గుర్తింపు 2021లో ముగియగా, ఇంత వరకు గుర్తింపును దక్కించుకోలేకపోయింది.
- ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు న్యాక్ విషయంలో ముందంజలో ఉన్నాయి. వందేండ్ల చరిత్ర గల ప్రభుత్వ సిటీ కాలేజీ 3.67 సీజీపీఏతో న్యాక్ ఏ++ గ్రేడ్ దక్కించుకున్నది. అంతకుముందు ఖమ్మంలోని ఎస్సార్ అండ్ బీజీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఖమ్మం 3.64 సీజీపీఏ ఏ++ గ్రేడ్‌తో దేశంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అధిక గ్రేడ్ పొందిన కాలేజీగా రికార్డు సృష్టించగా.. ఇప్పుడు ఈ రికార్డును సిటీ కాలేజీ అధిగమించింది.
- జాతీయంగా 1,168 వర్సిటీలుండగా, 384(33%) వర్సిటీలు న్యాక్ గుర్తింపు పొందాయి. 45,473 కాలేజీలుండగా 5,967(13%) కాలేజీలు న్యాక్ గుర్తింపును దక్కించుకున్నాయి.
- పెద్ద రాష్ట్రాలను తీసుకుంటే అత్యధికంగా న్యాక్ గుర్తింపు పొందిన వాటిలో ఛత్తీస్‌గఢ్(42%), అస్సాం(41%), మహారాష్ట్ర (40%) తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి.

డిగ్రీ థర్డ్ ఇయర్‌లో లాంగ్వేజెస్‌కు టాటా

- ఇక నుంచి కేవలం కోర్ సబ్జెక్టులే
- ఫస్ట్, సెకండియర్‌లోనే లాంగ్వేజెస్
- ఉన్నత విద్యామండలి నిర్ణయం

హైదరాబాద్, డిసెంబర్ 25 (నమస్తే తెలంగాణ): ఉన్నత విద్యామండలి డిగ్రీ మూడో సంవత్సరంలో లాంగ్వేజెస్‌కు టాటా చెప్పనుంది. థర్డ్ ఇయర్‌ను కేవలం కోర్ సబ్జెక్టులకే పరిమితం చేయనుంది. ఇక నుంచి లాంగ్వేజెస్ ఫస్ట్, సెకండియర్‌లోనే చదవాల్సి ఉంటుంది. ఇప్పటికే ఈ విషయంపై ఉన్నత విద్యామండలి నిర్ణయం తీసుకోగా, 2025-26 విద్యాసంవత్సరంలో ఇది అమల్లోకి రానుంది.

పాత విధానమే..

వాస్తవానికి ఈ విధానమే గతంలో అమలైంది. కానీ 2021లో డిగ్రీ కోర్సులను సంస్కరించడంలో భాగంగా ఉన్నత విద్యామండలి థర్డ్ ఇయర్‌లో లాంగ్వేజెస్‌ను చేర్చింది. నాలుగేండ్లు దాటకుండానే ఈ నిర్ణయంపై అదే ఉన్నత విద్యామండలి యూ టర్న్ తీసుకుంది. అయితే అప్పుడు నిర్ణయం తీసుకున్న వారిలో ఎవరు ఇప్పుడు ఉన్నత విద్యామండలిలో లేరు.

థర్డ్ ఇయర్‌లో ప్రాజెక్ట్ వర్క్..

డిగ్రీ థర్డ్ ఇయర్‌లో ప్రాజెక్ట్ వర్క్‌ను తప్పనిసరి చేశారు. ప్రాక్టికల్స్‌కు బదులుగా ప్రాజెక్ట్‌ను అంతర్భాగం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతానికి ఇంజినీరింగ్ సహా కొన్ని కోర్సుల్లో మాత్రమే ప్రాజెక్ట్ వర్క్‌ను అమలుచేస్తున్నారు. ప్రాజెక్ట్ వర్క్‌కు క్రెడిట్స్ ఉంటాయి. ఆ క్రెడిట్స్‌ను విద్యార్థులు క్లెయిమ్ చేసుకోవచ్చు. మూక్స్-స్వయం, ఎన్‌పీటీఎల్ వంటి ఆన్‌లైన్ వేదికల ద్వారా అభ్యసించిన కోర్సుల క్రెడిట్స్‌ను సైతం క్లెయిమ్ చేసుకునే అవకాశాన్ని ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు.

మిక్స్‌డ్ ఆక్యుపెన్సీ కాలేజీలకు అనుమతులొచ్చేనా..?

- 27తో ముగియనున్న ఫీజు గడువు
- ఆందోళనలో ఇంటర్ విద్యార్థులు
- సెకండియర్స్‌కు మినహాయింపు
- ఫస్టియర్ విద్యార్థులపై తేల్చని వైనం

హైదరాబాద్, డిసెంబర్ 25 (నమస్తే తెలంగాణ): మిక్స్‌డ్ ఆక్యుపెన్సీ కాలేజీలకు ఈ ఏడాది అనుమతులొచ్చేనా..? ఈ కాలేజీల్లోని విద్యార్థుల పరీక్షలకు అనుమతిస్తారా..? అంటే సందేహంగానే కనిపిస్తున్నది. రాష్ట్రంలోని 235 ప్రైవేట్ జూనియర్ కాలేజీలు ఇంకా అనుమతులు పొందలేదు. దీంతో విద్యార్థుల భవితవ్యం అగమ్యగోచరంగా తయారైంది. ఈ కాలేజీలకు మినహాయింపుపై సర్కారు మీనమేషాలు లెక్కిస్తున్నది. పైగా ఇదే కాలేజీల్లో సెకండియర్ విద్యార్థులకు ఎగ్జామ్ ఫీజు చెల్లించే అవకాశం ఇచ్చారు. కానీ ఫస్టియర్ విద్యార్థుల విషయంపై ఇంకా ఏం తేల్చలేదు. మరోవైపు ఇంటర్ వార్షిక పరీక్షలు సమీపిస్తున్నాయి. ఆలస్య రుసుముతో ఫీజు చెల్లింపు గడువు 27తో ముగియనుంది. ఈ గడువు ముగిస్తే ఫీజు చెల్లించే దారులన్నీ మూసుకుపోతాయి. పరిస్థితి ఇంత తీవ్రంగా ఉండగా, సర్కారు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నది. కాలేజీల యాజమాన్యాలు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి.

రేపే బ్రహ్మాండమైన విడుదల
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.30 AM
PVR PRISM మాల్ - గచ్చిబౌలి | PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | PVR ఆర్.కె - బంజారాహిల్స్ | PVR పివిఆర్ - మూసారంబాగ్ | PVR పెంట్లరేమాల్ - పంజాగుట్ట | PVR ఇనిఆర్బిటిమాల్ - మాదాపూర్ | PVR ప్రిస్టిన్ ప్రైమ్ - గచ్చిబౌలి | PVR వెక్షన్ మాల్ - కూకట్‌పల్లి | PVR ఐకాన్ - హైటెక్ సిటీ | PVR గరేరియా - పంజాగుట్ట | PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి | INOX లక్ష్మీకళ - మూసాపేట్ | INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ | INOX జి.ఎస్.ఎమ్ - మలక్‌పేట | INOX ఎ.వి.మాల్ - కాచిగూడ | INOX సత్యనెక్లెస్ మాల్ - కవాడిగూడ | INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ | ఏషియన్ సినీ స్క్వేర్ - ఉప్పల్ | జెపి ఎ/సి - చందానగర్
పివిఆర్ - వరంగల్, పివిఆర్ వేణు - నిజామాబాద్, ఉషాప్రసాద్ - నిజామాబాద్, ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ, మూక్తాఎజ్‌శ్రీనివాస - కరీంనగర్, యస్‌ఎవిసి ప్రతిమా - కరీంనగర్, పివిఆర్ జెఆర్ - ఆర్మూర్, యస్‌ఎవిసి వెంకటేశ్వర - గద్వాల్, విష్ణురామ్ సినిమాస్ - కోదాడ, జెహెచ్‌ఆర్ - కోదాడ, విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ, యస్‌ఎవిసి జెమిని - మంచిర్యాల, శ్రీనివాస - ఆమన్‌గల్, వేషనల్ - కల్వకుర్తి, తిరుమల - పాలకుర్తి, లక్ష్మీసరసింహా - ఎన్మూర్, వెంకటరమణ - తాల్లాడ PRK FILMS 8919077130

BLOCKBUSTER నేడే చూడండి
బచ్చల మల్లి
సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.30,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
అర్జున్ - కూకట్‌పల్లి 11.15,2.30,6.30,9.30 | సంపూర్ణ - వనస్థలిపురం 11.00,6.00PM
రంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00 | శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.30,2.30PM
ఇంద్రవాగేంద్ర - కర్మన్‌ఘాట్ 6.15,9.15PM | శ్రీలక్ష్మీ కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
వెంకటరమణదివ్యాపతి - కాచిగూడ 11.30,9.30 | వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మీ - కర్మన్‌ఘాట్ 11.30,2.30PM | వెంకటేశ్వర - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
అంబిలి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15 | శ్రీకృష్ణ - అబియాబాద్ 11.00,2.00,6.00,9.00
కోహినూర్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00 | నెక్లీస్‌నినిమాస్ - చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,2.15PM | రాఘవేంద్ర - బీబీనగర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి ఎ/సి - ఆర్.సి.పురం 2.15,9.15 |